17వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

సోమవారం 15 జనవరి 2024 | పేజీలు : 9


## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 14):తెలంగాణ,వికారాబాద్ జిల్లా,నియోజకవర్గ ప్రజలందరికీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.

### అక్రమ డిజిల్ రవాణాకు చెక్ పెట్టిన

# కొందుర్గు పోలీసులు

- కర్ణాటక నుండి తెలంగాణ అక్రమ డిజిల్ రవాణా
- 11 మందిపై కేసు నమోదు..
- ఇద్దరు అరెస్టు రిమాండ్ తరలింపు
- వివరాలు వెల్లడించిన ఎస్ఐ కృష్ణయ్య



కొందుర్గు, మేజర్ న్యుస్ ( జనవరి 14 ):

అక్రమ డిజిల్ సరఫరా చేస్తున్న ముఠాకు కొందుర్గు పోలీసులు చెక్ పెట్టారు. శనివారం సమాచారంతో కొందుర్గు కృష్ణయ్య ,డిప్యూటి తహసిల్దార్ వెంకట ప్రసాద్ ,సివిల్ సప్లై షాద్‌నగర్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్నారు. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని క్రషర్ మిషన్లు ,రెడ్ మిక్సింగ్ పరిశ్రమలు ఫిల్లింగ్ స్టేషన్ల యాజమాన్యాలతో కుమ్మక్కై కర్ణాటక నుండి తెలంగాణకు అక్రమంగా రవాణా చేస్లున్న ముఠాగా ఏర్పడి ఈ అక్రమ రవాణాకు తెరతీశారు. తక్కువ ధరకు డిజిల్ కొనుగోలు చేసి తెలంగాణలో ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కర్ణిటక రాష్ట్రం సెడం నుండి కొంతమంది ముఠా సభ్యులు అ క్రమంగా వివిధ పరిశ్రమలకు డిజిల్ తరలిస్తున్నట్లు వివ రించారు. దంతో పోలీస్ శాఖతో పాటు రెవెన్యు శాఖ దాడులు చేసి 15 వేల లీగర్ల డిజిల్ తరలిస్తున్న ట్యాంకర్‌తో పాటు యజమాని మట్టా ఆనంద్, డ్రైవర్ శేఖర్ నాయక్‌ను అదుపులోకి తీసుకోని విచారించినట్లు తెలిపారు. దాంతో అసలు విషయాలు బయటకు వచ్చాయని వివరించారు.

మిగతా 2లో

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### - మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 14) : ఆధ్యాత్మిక చింతనతో మనిషికి మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట శ్రీ భూనీళ సమేతి రంగనాధ వెంకటేశ్వర స్వామి ఆలయం లోగోదాదేవి కళ్యాణ మహోత్సవంలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదివారం పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయం దేవునికి కేటాయించాలని చెప్పారు. ఆధ్యాత్మిక చింతతోనే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. గోదాదేవి అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం రావడం అనందంగా ఉందని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్నం వడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మీకాశయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, దేవాదాయ శాఖ ఈఓ భాగ్యలక్ష్మీ, నాయకులు పోలగోని రాజేష్ గౌడ్, పోలగోని శివకుమార్ గౌడ్, నర్రి శ్రీశైలం, బొక్క బుచ్చిరెడ్డి, అశోక్, చంద్రారెడ్డి, చారి, వెంకట స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 14) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ప్రజలకు ఆనందమయ స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా శ్రేయస్సు చేకూరాలని, కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఆనందోత్సహాలతో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవాలని, ఆరోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# పిల్లలూ..జర జాగ్రత

- భోగి మంటలతో సంక్రాంతి సందడి ప్రారంభం
- సంక్రాంతి నేపథ్యంలో జోరుగా గాలిపటాల ఎగురవేత
- ముగిసిన భోగిపండగ..
- నేడు సంక్రాంతి..రేపు కనుమ
- సంక్రాంతికి యువకులు పిల్లలు గాలిపటాలు ఎగురవేసేందుకు ప్రాధాన్యమిస్తారు..
- గాలిపటాలు ఎగురవేసే విషయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది.
- మేడలపై.. రోడ్లపై గాలిపటాలు ఎగురవేసేప్పుడు తల్లిదండ్రులు ఓకంట కనిపెట్టాల్సిందే..
- మేడలపై ఎక్కువమంది గాలిపటాలు ఎగురవేస్తారు..
- పైకి చూసుకుంటూ కింద పడే అవకాశాలుంటాయి
- పెద్దలు ఈ విషయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవల్సిందే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,14):మూడు రోజులపాటు గాలి పటాలు ఎగురవేసేందుకు పిల్లలు,యువకులుఎక్కువ ప్రధాన్యమిస్తారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎటు చూసినా పతంగుల సందడే దర్శనమిస్తుంది. చిన్న పిల్లలను మొదలుకుని పెద్దవాళ్ల వరకు గాలిపటాలు ఎగురవేసేందుకు ఆసక్తి చూపిస్తారు.

మిగతా 3లో

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 14):ప్రజలందరికీ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగింటి సంప్రదాయ పండుగ సంక్రాంతి అని ఇది పల్లెల పండుగ... రైతుల పండుగ.. మొత్తంగా మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగని పేర్కొన్నారు.భోగి మంటలు, రంగవల్లులు,హరిదాసుల కీర్తనలు,గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువస్తాయని పేర్కొన్నారు. భోగి...సంక్రాంతి.. కనుమ పండుగలను ప్రజలందరూ, ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని సమాజ హితానికి ఈ సంక్రాంతి శుభకరం కావాలని,ఇంటింటా సంతోషాలు,సౌభాగ్యాలు నింపాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.

# సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలందరికి చేరువైన ఉప్పల వెంకటేష్

## - మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జనవరి 14): కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కోట్ల రూపాయల సొంత నిధులు వెచ్చించి అనేక సేవా కార్యక్రమాలతో పేదలు, మారుమూల గ్రామీణ ప్రజలందరికి చేరువైన గొప్ప నాయకులు తెలంగాణ మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి జడ్‌పిటిసి ఉప్పల వెంకటేష్ అని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ అన్నారు. స్వార్థచింతన వీడి ఉన్నంతలో పరులకు సహాయం చేయాలన్న తలంపుతో ముందుకు సాగుతున్న ఉప్పల నేటి యువతరానికి ఆదర్శమని మాజీ ఎంపిపి కొనియాడారు. మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, ఉప్పల అభిమానుల ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులు, ఉప్పల అభిమానులతో కలిసి జన్మదిన కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వందలాది మంది పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటునిస్తున్న ఉప్పల వెంకటేష్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామానా తన ట్రస్ట్ ద్వారా కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఇండ్లులేని నిరుపేదల ఇండ్ల నిర్మాణాలు గావించి ఆదుకున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందించేలా ఉప్పల వెంకటేష్ కృషిచేస్తారని మాజీ ఎంపిపి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎమ్‌సి చైర్మన్ తోలు బిక్కయ్య , బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు ఎస్.కె జమిల్, నాయకులు బుర్రి శ్రీను, బిఆర్ఎస్ నాయకులు , ఉప్పల అభిమానులు దార్ల గణేష్, తోలు చరణ్, పందుల రమేష్ , బంగారు సైదులు. ఏర్పుల ఎలిసా, సీత లింగయ్య, జాన్, కర్నాటి చెన్నకేశవులు, బండ జంగయ్య, సీత చంద్రయ్య, కామల్ల లక్ష్మయ్య, దార్ల బిక్కయ్య, ఈర్లపల్లి చింటు, జి.చింటు, కళ్యాణ్, చాణిక్య, సీత శివానంద్, సీత మల్లేష్,, కర్నాటి తిరుమలేష్, బంగారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మక్తమాధారంలో ఘనంగా భోగిపండుగ సంబురాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 14): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మక్తమాధారం మాజీ సర్పంచ్ యాట నర్సింహ్మముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్థులు భోగిపండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, గ్రామస్థులతో కలిసి భోగీ మంటల కార్యక్రమంలో పాల్గొన్న యాట నర్సింహ్మముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాబోవు ఐదేండ్లలో ప్రజలంతా ఆనందమయ జీవనాన్ని గడుపనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, యాట నర్సింహ్మముదిరాజ్ కుటుంబీకులు పాల్గొన్నారు.

## మైసమ్మ సన్నిధిలో టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ పూజలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 14): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవతను ఆదివారం తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సభ్యులు ,ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి పండుగ సందర్భంగా కుటుంబీకులు, స్థానిక నాయకులతో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన శ్రీనివాస్‌గౌడ్‌ను ఆలయ అర్చకులు మాధారం యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, భక్తులు ఉన్నారు.

## భర్తతో వేధింపులకు ఇద్దరు పిల్లలతో భార్య అదృశ్యం





జల్ పల్లి మేజర్ న్యూస్ (జనవరి14):

తన భర్త వేధింపులకు ఇద్దరు పిల్లలతో భార్య అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం.యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రంగనాథపురం గ్రామానికి చెందిన ఆడెపు కౌసల్య,చిన్న కుమార్తె హసీనా అలియాస్ రేణుక వయస్సు 30 సంవత్సరాలు.వృత్తిరీత్యా టైలర్. కొన్నేళ్ల క్రితం మంఖాల్ గ్రామానికి చెందిన యాసిన్ ను పెళ్లి చేసుకోంది.

వీరికి ఇద్దరు సంతానం.కుమార్తె అఫ్రీన్(14), కుమారుడు హుస్సేన్(8) ఉన్నారు. అయితే వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి.గత నెల 18వ తారీఖున తన భర్త తనను మళ్ళీ వేధిస్తున్నాడని తల్లి కౌసల్యాకు ఫోన్ ద్వారా చెప్పింది.అదే రోజు కౌసల్యకు అల్లుడు యాసీన్ ఫోన్ చేసి తన కుమార్తె, కొడుకు కుమార్తెతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయిందని ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదని చెప్పాడు. దానిపై కౌసల్య చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువులలో సోదాలు చేసినప్పటికీ ఫలించలేదు.తన కూతురు హిందీ,తెలుగు భాషల్లో మాట్లాడుతుందని చాలా రోజులు వెతికిన ఆమె జాడ తెలియకపోవడంతో పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఆడెపు కౌసల్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కడ్తాల్‌లో ముగిసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

### ★ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్, ఎంపిటిసిలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 14):

కడ్తాల్ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్‌టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ పోటీలలో ప్రథమ విజేత జట్టుకు ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి 25వేల రూపాయల నగదు బహుమతిని అందజేయగా, ద్వితీయ బహుమతి గెలుచుకున్న జట్టుకు గ్రామ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి 15వేల 116 రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, మడల కోఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగిర్‌బాబా, నాయకులు చేగూరి వెంకటేష్, జహంగీర్‌అలీ, రవీందర్‌రెడ్డి, కడారి రమేష్, కందికంటి యాదయ్య, యూత్ సభ్యులు వరికుప్పల రాజు, మాదారం విజయ్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, సిహెచ్ మహేష్, అనిల్‌గౌడ్, హర్షవర్ధన్, జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ డిజిల్ రవాణాకు చెక్ పెట్టిన

# కొందుర్గు పోలీసులు

***మొదటిపేజీ తరువాయి...*** కర్ణాటక ప్రాంతానికి చెందిన ఫిల్లింగ్ స్టేషన్ యజమని శ్రీనివాస్ ,రాస్ ఆర్ఎంసి కంపనీ యజమాని సిద్దార్థ, ఎస్‌విఎస్ క్రషర్ మిషన్ యజమాని అనుదీప్, సౌరబ్, అక్షిత్, శివారెడ్డి, యాదగిరి రావు, సూర్య, దేవేంవర్లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇందులో ఇద్దరిని అరెస్టు చేసి రిమ్డాకు తరలించగా మరో9 మంది పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. 1 లీటర్ డిజిల్‌పై 6-8 రుపాయాలను లాభం నూసూకోని స్థానికంగా ఉన్న కంపినిలకు డిజిల్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కర్ణాటక రాష్ట్రంలో లీటర్ డిజిల్ రూ. 88కిలభిస్తుంటే తెలంగాణలో మాత్రం రూ. 98కి లీటర్ డిజిల్ లభిస్తుంది. ఈ విషయాన్ని పసిగట్టిన కొందరు వ్యక్తులు డిజిల్ సరఫర చేసే ట్యాంకర్‌ను తీసుకొని ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండ అక్రమ వ్యాపారం సాడిస్తున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న 9మందిని త్వరలోనే పట్టుకోని అరెస్టు చేసి రిమాండుకు తరలించనున్నట్లు వివరించారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 14): మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింభించే పండుగ సంక్రాంతి అని ప్రతి ఇంట సిరిసంపలు కరుపించాలని మండల ప్రజలకు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరు పండుగను ఆనందంతో జరుపుకోవాలని ఈ సంక్రాంతి శుభం కలిగించాలని జడ్పీటీసీ కోరారు.

## పార్టీ కోసం 100శాతం కృషి చేస్తాం

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 14): ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని కలిసి భోగి మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్క కార్యకర్తని గుర్తిస్తామని అన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికలలో పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలువు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలువునిచ్చారు. అనంతరం పార్టీ కోసం 100శాతం పనిచేస్తామని కానుగుల మహేష్ హామీ ఇచ్చారు.

## భోగి మంటలతో ఘనంగా భోగి పండుగ



శామీర్‌పేట , మేజర్ న్యూస్ (జనవరి 14) : భోగి పండుగ సందర్భంగా భోగిమంటలు కాచి ఆటపాటలతో భోగి పండుగలు జరువుకుంటున్నారు.ఆదివారం శామీర్‌పేట మండలం బాబాగుడ గ్రామంలో భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు, పాలు పొంగిస్తున్న పెద్దలు పిల్ల చెల్లెలు అందరూ కలిసి భోగిమంటల చెట్టు తిరుగుతూ నాట్యం చేస్తూ పాట పాడు పాటలు పాడుతూ భోగి పండుగ జరువుకుంటున్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు



### జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి14)ః జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మకర సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంతమైన వాతవరణంలో జరుపుకోవాలని తెలిపారు.అదే విధంగా గాలిపటాలు ఎగిరివేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.నిషేదిత చైన మంజా ఎక్కడైన విక్రయిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఊట్‌పల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు





దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14)ః దోమ మండల పరిధిలోని ఊట్ పల్లి గ్రామంలో హనుమాన్ భజన భక్త మండలి అధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి బహుమతి శ్రీరాముని చిత్రం వేసిన కావాలి ప్రవీణ్‌కి, రెండవ బహుమతి పూజ కి మూడవ బహుమతి మనిషాకి గ్రామ పెద్దలు బహుమతులు అందించి అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులుపాల్గొన్నారు.

## క్రీడలతో మానసికల్లాసం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః క్రీడలతో మానసికల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారని సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గాదె మహిపాల్, నాగని ఆంజనేయులు, లోడ్డ నర్సింహులు, గాదె వెంకటేష్, పీట్ల నరేష్, గుడాల రమేష్, జెల్ల నర్సింలు, జోగు వెంకటేష్, కృష్ణ రెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిటికి శ్రీరామనమ వాల్ పెయింటింగ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః అయోధ్యలో శ్రీరాములవారి ఆలయ ప్రాణ ప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో ప్రతీ గ్రామంలో ప్రతీ ఇంటికి రామనామం వెళ్ళాలన్న దృఢసంకల్పంతో హిందూ ఉత్సవ కమిటీలు, రామభక్తులు జై శ్రీరామ్ అనే నినాధాలను ప్రతీ ఇంటికి వేస్తున్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం పీఠంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో హిందూ ఉత్సవ కమిటీ, రామభక్తులు, గ్రామంలోని ఇళ్ళను జైశ్రీరామ్ అనే అక్షరాలను పేయింటింగ్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీరాముడి నామం ప్రతీ ఇంటికి చేరాలన్న సంకల్పంతో ఇట్టి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్రం రమేష్, మరికంటి నర్సింలు, ఎర్రం శ్రీనివాస్, అంజి, కావలి శ్రీను, ఎర్రం రమేష్, పోలేపల్లి అంజిబాబు, బొల్లు శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నాడు.

## రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర విజయం సాధించాలి

★ పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః జోడో యాత్ర లో బాగంగా ప్రియతమ నాయకుడు రాహూల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ న్యాయ్ యాత్ర విజయం సాధించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ న్యాయ్ యాత్ర దేశ రాజకీయాలను మలుపు తిప్పుబోతుందని రాహూల్ గాంధీ నాయకత్వం లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో తెలంగాణ లో లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బారీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ బోగి శుభాకాంక్షలు తెలిపారు.

## వీర్రబహ్మేంద్ర స్వామి ఆలయంలో అన్నదాన వితరణ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 14) : మండల కేంద్రం మూడుచింతలపల్లిలోని శ్రీ వీర్రబహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ పోతుంలూరి వీర్రబహ్మేంద్ర స్వామి ఆలయంలో భోగి పండుగ ప్రతేక పూజల అనంతరం మండల విశ్వ కర్మ అధ్యక్షుడు కొల్తూరు బాలకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్బంగా కొల్తూరు బాలకృష్ణ మాట్లాడుతూ... దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేస్తూ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ముందుగా ఉమ్మడి శామీర్పేట రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ ఎస్ ఎస్ ) ప్రతినిధులు ఆలయానికి విచ్చేసి ఆర్ ఎస్ ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్‌పేట రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు ఓం ప్రకాష్, బాలకృష్ణ, మహేష్, మహేందర్ చౌదరి, రవీందర్ లోహిత్, నితిన్ రెడ్డి, తిరుపతి ప్రసాద్, ఆలయ వైస్ ప్రెసిడెంట్ మంచోజు విష్ణు చారీ, ప్రధాన కార్యదర్శి మహంకాళి జహంగీర్ చారీ, ఎగ్స్ క్యూటివ్ మెంబెర్ యోగి చారీ, భక్తులు పాల్గొన్నారు.

# పిల్లలూ..జర జాగ్రత



**మొదటిపేజీ తరువాయి...** గాలిపటాలు ఎగురవేసేప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా మేడలపై ఎక్కువమంది గాలిపటాలు ఎగురవేస్తారు. ఎత్తు ఎక్కువగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటారు. ఎంత ఎత్తు ఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా గాలి వస్తుందనే నమ్మకంతో ఎత్తున్న భవనాలను ఎంపిక చేసుకుని గాలి పటాలు ఎగురవేస్తారు. గాలి పటం ఎటువైపు వెళ్తుందనే దానిపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. ముందుకు వెనక్కి వెళ్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి.చాలామంది గాలిపటాలు ఎగురవేస్తూ ప్రమాదాల భారిన పడిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కనీస జాగ్రత్తలు తీసుకుంటే సంక్రాంతి పండగ సంతోషంగా ముగుస్తుంది. గాలిపటాలు ఎగుర వేసేప్పుడు పెద్దలు ఎప్పటికప్పుడు కనిపెట్టుకుని ఉండాలి. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయడం ద్వారా ప్రయోజనం కలుగుతుంది. చాలామంది మైదానంలో గాలి పటాలు ఎగురవేసేందుకు ప్రాధాన్యం ఇస్తారు. ఇది చాలా మంచిది. అక్కడ గాలి పటాలు ఎగురవేయడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కళ్లకు చాలామంది అద్దాలు పెట్టుకుంటారు.. ఎండ ప్రభావం నేరుగా కళ్లపై పడే అవకాశం ఉన్నందునా అద్దాలు వినియోగిస్తారు. గాలి పటాలు ఎగురవేసే విషయంలో యువకులతో పాటు యువతులు కూడా పోటీపడ్డారు.

★భోగి మంటతో సంబురాలు ప్రారంభం..

మకర సంక్రాంతి పండగ ముందు రోజు భోగితో ప్రారంభ మవుతుంది.మొదటిరోజు అదివారం భోగి పండగతో సంబురాలు ప్రారంభం అయ్యాయి. తెల్లవారుజామునే భోగిమంటలు వేశారు. ఇళ్లలో ఉండే పాత కట్టెలు, వస్తువులు అన్నీ తెచ్చి భోగిమంటలో వేసి చలికాచుకున్నారు. పల్లె.. పట్టణాల్లో భోగిమంటలు వేశారు. కాలనీల పరిధిలో ఉన్న వారందరూ ఒకచోట చేరి భోగిమంటలు వేశారు. మొదటిరోజు పిల్ల పిల్లలకు భోగిపండ్లు పోసి ధీవించారు. చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని వారి ఎలాంటి చెడు ప్రభావం పడక వాడదని భావించి భోగి పండ్లు పోయడం ఆనవాయితీగా వస్తోంది. పిల్లలకు ఇంట్లో పెద్దవాళ్లు భోగిపండ్లు పోసి దీవించారు. గ్రామాల్లో గంగిరెద్దులు.. హరిదాసులు దర్శనమిచ్చారు. గతంతో పోలిస్తే గంగిరెద్దులు సంఖ్య తగ్గింది. మూడు రోజులపాటు గంగిరెద్దులతో ఇళ్ల వద్దకు వచ్చి బిక్షాటన ఆనవాయితీగా వస్తోంది. హరిదాసులు కూడా ఇంటింటికి తిరిగి బిక్షాటన చేస్తారు.

★పిండివంటలు అదుర్స్....

★అన్ని రుచులు చూసే పండగే సంక్రాంతి...

పిండి వంటలతో పాటు మాంసాహార వంటకాల

రుచికూడా చూస్తారు. ఎక్కువ శాతం మంది తొలిరోజు పిండి వంటలకు ప్రాధాన్యం ఇస్తారు. అందులో భాగంగానే గారెలు, అరిసెలు, మురుకులు.. సకినాలు, కారవూస, అప్పలు, నువ్వుల లడ్డూలు చేస్తారు. అన్ని రకాల పిండివంటల రుచిచూడాల్సిందే.. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లలోనే తయారు చేసేందుకు ప్రాధాన్యమిస్తారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువమందికి చేయడం రాకపోవడంతో ఆర్డర్ ఇచ్చి తయారు చేయించుకుంటారు. మొత్తం మీద అన్ని ప్రాంతాల్లో పిండి వంటల రుచి చూస్తున్నారు.

★నాటు కోడికి డిమాండ్ ఎక్కువే.....

సంక్రాంతి పండగకు ఎక్కువమంది నాటు కోడి రుచి చూసుందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నాటు కోడికి డిమాండ్ పెరగడంతో ధర

పెంచి విక్రయాలు చేస్తున్నారు. కిలోకు రూ.500 పైమాటే.

పండక్కి ముందు కిలో రూ.400 లోపే ఉండేది. సంక్రాంతి పండగ నేపథ్యంలో ధర ఒక్కసారిగా పెంచేశారు. కొనుగోలుదారులు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ధరను లెక్క చేయకుండా నాటు కోళ్లు కొనుగోలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పండగను దృష్టిలో పెట్టుకుని ముందుగానే కొనుగోలు చేశారు. కొందరైతే తమ ఇళ్లలోనే కోళ్లను పెంచుతున్నారు. పండక్కి అందరూ ఇళ్లకు వచ్చిన నేపథ్యంలో నాటు కోళ్లతో విందులు చేసుకుంటున్నారు. శివారు ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపుల నాటు కోళ్ల విక్రయాలు చేస్తున్నారు. కాల్చి శుభ్రంగా కడిగి ఇస్తున్నందునా.. ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. సోమవారం నాటు కోళ్ల విక్రయాలు రెట్టింపుగా జరిగే అవకాశాలున్నాయి. పండగ నేపథ్యంలో రోడ్లపై విక్రయ కేంద్రాలు పెరిగే అవకాశం ఉంది. మాంసం విక్రయాలు కూడా పెరిగే అవకాశ ఉంది. సంక్రాంతి పండగతో పాటు మంగళవారం కనుమ రోజు కూడా విక్రయాలు పెరిగే అవకాశాలున్నాయి. మద్యం విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. పండక్కి అదనంగా కొనుగోలు చేసేందుకు మద్యం ప్రియులు ఆసక్తి చూపిస్తున్నారు.

# సృజనాత్మకతని వెలికితీసే సంక్రాంతి ముగ్గుల సంబరాలు

▶▶ సంక్రాంతి సందర్భంగా పాటించే ప్రతి పద్ధతి అద్భుతం
▶▶ రంగవల్లులు అలంకరించిన సరదాలు





బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 14); సంక్రాంతి పండుగ మూడు రోజులు జరిగే ఆనందాలలో సృజనాత్మకతని వెలికితీసే ముగ్గుల సంబరాలు ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 వ డివిజన్ భాగ్య కళా నగర్ ఫస్ట్, సెకండ్, త్రీ బస్తీ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. న్యాయనిర్ణీతగా స్థానిక అంగన్వాడీ టీచర్లు సంగీత, రాజేశ్వరి, సుకన్య అతిథిగా పాల్గొని ప్రథమగా బి. సుజాత, ద్వితీయగా టి. శారద, తృతీయగా ప్రియాంక ల తోపాటు పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు బహుకరించారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో దాదాపు 30సం..లో ఇలాంటి సంక్రాంతి సంబరాలు జరుపుకోలేదు ఇప్పుడు జరుపుకుంటున్నందుకు చాలా ఆనందంగా మనస్సు పులకరించిందనీ కొనియాడారు. సృజనాత్మకతను వెలికితీసే ముగ్గుల బొమ్మల కొలువులు, గాలిపటాలు గోబ్బిళ్ళు ఇలా సంక్రాంతి సందర్భంగా పాటించే ప్రతి పద్ధతి అద్భుతంగా అనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు డి వెంకటరమణ, రామకృష్ణ, బి. గణేష్, బి. కుమార్, టి. యాదగిరి, ఈ. పాండు, బి. నరసింహ, డి. భాస్కర్, మోహన్, ఏ రాజు,కే. గణేష్ , యశ్వంత్, పెద్దలు,సత్తయ్య జంగయ్య,చిన్నారులు, మహిళలు నిర్మల, మానస, జానకి ,లక్ష్మి,చిట్టమ్మ ,భాగ్య, లక్ష్మి , చంద్రకళ,మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం : సీఐ కాశీ విశ్వనాథ్

### జాపాలలో నోముల స్టాలిన్ స్మారక క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 14) : క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీఐ కాశీ విశ్వనాథ్ అన్నారు. ఆదివారం మండలంలోని జాపాల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్య ంలో నిర్వహిస్తున్న నోముల స్టాలిన్ స్మారక క్రికెట్ టోర్నమెంటును సీఐ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి తోడ్పాటు అందించడమే కాకుండా స్నేహపూరిత వాతావరణాన్ని కూడా కలుగజేస్తాయన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. యువత చదువుతో పాటు క్రీడా రంగాల్లోత కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నహిదా రహూఫ్, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ మల్లప్ప, మాజీ ఎంపీటీసీ యాట జగన్, మాజీ సర్పంచ్ నాగరాజు, గ్రామస్థులు చేతాల సంజీవ, సింగారం రమేష్, నోముల జంగయ్య, క్రిష్ణ, కుమార్, రమేష్, యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జనవరి 14): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాడ్గుల మండల కేంద్రంలో జ్ఞానపథం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మొగిల్ల చిన్నక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుద్దపల్లి సర్పంచ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాడ్గుల మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, మాడ్గుల ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు, గౌడసంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గౌని అరవింద్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు ముద్దం కృష్ణగౌడ్‌లతో పాటు పలువురు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మండల స్థాయి ముగ్గుల పోటీలో ప్రథమస్థానం దక్కించుకున్న ప్రియాంకకు 10వేల రూపాయల నగదు బహుమతి, ద్వితీయస్థానం దక్కించుకున్న చైతన్యకు 5వేల రూపాయల నగదుతో పాటు తృతీయస్థానం దక్కించుకున్న మనీష్‌కు 3వేల రూపాయల నగదు బహుమతిని జ్ఞానపథం అధ్యక్షులు చిన్నిక్రిష్ణతో కలిసి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్నవారికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు చిక్కుడు లక్ష్మమ్మ, డిఎస్ఓ ధార రాములు, టిఎస్ యూటిఎఫ్ నేత యం. నర్సింహ్మ, స్థానిక నాయకులు చిక్కుడు జంగయ్య, మహాదేవ శర్మ, ప్రవీణ్, పులికంటి శేఖర్, కట్ట వెంకటేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామ్‌ను కలిసి అవర్లీ బేస్ట్ టీచర్స్

### -ఆదర్శ పాఠశాలల పని అవర్లీ బేస్ట్ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 14) ః తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న అవర్లీ బెస్ట్ టీచర్స్(హెచ్బీటీ)ల సమస్యలు పరిశీలించాలని ఆదివారం చేవెళ్ల ఆదర్శ పాఠశాల, కళాశాల అవర్లీ బెస్డ్ టీచర్స్ శ్రీనివాస్‌గౌడ్, రమేష్, శివకుమార్‌లు ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి సమస్యలు విన్నవించి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో 194 ఆదర్శ పాఠశాలలో 1241మంది అవర్లీబెస్డ్ టీచర్స్(హెచ్బీటీ)లు పనిచేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, 12నెలల జీతం చెల్లించాలని, ఆటో రెన్యువల్ ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.42వేల వేతనం అందించాలని కోరారు. ప్రొఫెసర్ కోదండరామ్ స్పందించి ఆదర్శ పాఠశాల, కళాశాల అవర్లీ బెస్డ్ టీచర్స్‌ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# చినతుండ్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 14) యాచారం మండల పరిధిలోని చిన్నతుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 విద్య సంత్సర పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమ్మేళనంలో ఆనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గడిపారు. చిన్ననాటి ఆటలు పాటలు ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు విద్య బోధనలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, డీ శ్రీకాంత్, ఎం ఎస్ శ్రీకాంత్, జి శివకుమార్, ఏ వెంకటేశ్, అర్ మహేందర్, జి మౌనిక, బీ భాగ్య, కే మమత, , మంగ, ఎం ప్రకాశ్ పాల్గొన్నారు.

# యాచారంలో సీతారామచంద్రమూర్తి ఇంటింటికి అక్షింతలు అందజేత సంతోష్ గుప్తా



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 14): యాచారంలో సీతారామచంద్రమూర్తి అక్షింతలు అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను అందజేశారు. ఆహ్వాన పత్రిక మరియు రాములు వారి చిత్రపటాన్ని గడపగడపకు అందజేశామని సంతోష్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన అనంతరం మాట్లాడుతూ అయోధ్యలో అపూర్వమైన ఆనందకరమైన వాతావరణం నెలకొందని తెలిపారు. ఈనెల 22న సోమవారం శుభ దినాన అయోధ్య రామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో శ్రీ బలరాముని నూతన విగ్రహం ప్రతిస్తంభన నిర్మించబడుతుందని తెలిపారు. అదే రోజున శుభ ముహూర్తం సమయానికి ముందే ఉదయం నుండి హిందూ బంధువులతో కలిసి భజన కీర్తనలు నిర్వహించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు ఆలయంలో జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల వైపు మొగ్గు చూపాలి



▶▶ సర్పంచ్ కోళ్ల సురేశ్, ఎంపీటీసీ రాములు

▶▶ బొంపల్లిలో వార్డు సభ్యుడు బోయిని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం ▶▶ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14)ః గ్రామీణ ప్రాంత యువత క్రీడారంగం వైపు మొగ్గుచూపి, తమ ప్రతిభను ప్రదర్శించాలని సర్పంచ్ కోళ్ల సురేశ్, ఎంపీటీసీ రాములు అన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో వార్డు సభ్యుడు బోయిని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక రోజు ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు విజయం సాధించటానికి ప్రయత్నించాలని సూచించారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దేహదారుఢ్యం కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడల వైపు దృష్టి సారించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 5 వేలు, రెండవ బహుమతి రూ. 3 వేలను అందించి మోమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంతిరెడ్డి. నర్సింహారెడ్డి, వెంకట్రెడ్డి, సంగయ్య, గ్రామస్తులు షఫీ, రమేశ్, గుడిసె రాములు, రాజు, అక్రం, రాజేకియాదవ్, డి. వెంకటయ్య, జగన్, అప్పగాళ్ల రమేశ్, తాహెర్, మోహిజ్, కుర్వ రమేశ్. చాకలి భాస్కర్, ఉవగుంట యాదయ్య, చాకలి నరేశ్, శివ, ముద్దం రాములు, సంద సురేశ్, ముద్దం ప్రవీణ్ యాదవ్, బంగ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెన్నారం భీమ్ శెట్టి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

యాలాల్, మేజర్‌న్యూస్ (జనవరి 14)ః పరిధిలోని ఆదివారం చెన్నారం గ్రామంలో తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు భీంశెట్టీ అనిల్ కుమార్ జన్మదిన సందర్భంగా యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అయ్యగార్ల భీమయ్య చెన్నారం సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ మంగలి మల్లయ్య వడ్ల పెద్ద నర్సింలు దశరథ్ రెడ్డి దౌలాపూర్ నర్సిములు,ఊరడి నర్సిములు, రాములమ్మ లక్ష్మణాచారి, కుర్వ రాములు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. భీమ్ శెట్టి ఫ్యామిలీ అభిమాని చెన్నారం లక్ష్మణాచారి ఆధ్వర్యంలో బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్ జన్మదిన వేడుకలలో యువకులు భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. యువకులు రక్తదాన శిబిరంలో 21మంది రక్తదానం చేశారు. ఈ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. కాంగ్రెస్ బి బ్లాక్ తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ నాయకులు మండల అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తాండూరు పట్టణానికి చెందిన వ్యాపారవేత్తలు తదితరులు పెద్ద సంఖ్యలోపాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల కమిటీ ఎన్నిక



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 14)ః బషీరాబాద్ పట్టణంలో ఎం ఎస్ పి – జిల్లా ఉప అధ్యక్షుడు బి. కృష్ణ మాదిగ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ – ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు

**ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షుడిగా పండ్ల సుభాష్ మాదిగ**

మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తేనే మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ పథకాల్లో అందరికీ సామాన అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ భారత దేశానికి 1947లో స్వాతంత్ర్యం వేస్తే మాదిగలకు మాత్రం మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఏర్పడిన దండోరా ఉద్యమం తర్వాతే మాదిగలకు ఉప కులాలకు స్వేచ్ఛ ధర్యం వచ్చాయని అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ సంస్థాగతంగా నిర్మాణం చేయడానికి అందరూ కలిసి రావాలని కోరారు. మందకృష్ణమాదిగ నాయకత్వంలో అతి త్వరలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగబోతుందని గుర్తుచేశారు. మాదిగల భవిషత్తుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ భరోసా అని అన్నారు. అదే సమయంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల కమిటీ ఎన్నిక చేశారు. ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల కమిటీ అధ్యక్షుడుగా – పండ్ల సుభాష్ మాదిగ, అధికార ప్రతినిధిగా.కె. మంజునాథ మాదిగ, ఉప అధ్యక్షులుగా మునియప్ప మాదిగ, జి. శ్రీనివాస్ మాదిగ, ప్రధానకార్యదర్శిగా హెచ్. సంతోష మాదిగ, కార్యదర్శిగా నాగేష్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఘని మాదిగ, కార్యవర్గ సభ్యులుగా దత్తు మాదిగ, బసప్ప మాదిగ – జె. శ్రీనివాస్ మాదిగలు ఎన్నికైనారు.

# అఖండ హరినామ సంకీర్తనల్లో పాల్గొన్న హనుమాన్ భజన మండలి

వికారాబాద్‌మేజర్ న్యూస్ (జనవరి 14)ః తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో అఖండ హరినామ సంకీర్తనం చేయడం పూర్వజన్మ పుణ్యఫలమని హనుమాన్ భజన మండలి సభ్యులు అన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన సన్నిధిలో శనివారం అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం వికారాబాద్ జిల్లా ధ్యాచారం గ్రామ హనుమాన్ భజన మండలి సభ్యులు నిర్వహించారు.స్వామివారి సన్నిధిలో అనేక సంకీర్తనలు పాడారు.స్వామి వారి సేవలో పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పట్లోళ్ల శంకరప్ప,బోయిని నర్సింలు, పట్లోల్ల ప్రభులింగం,బోయిని పాపయ్య,చాకలి నర్సింహులు,చాకలి అనంతయ్య,పి శంకరప్ప,ముష్టి లక్ష్మయ్య,చాకలి రాములు, తాటిచెట్టి శేఖర్,చాకలి మహేందర్,అనిల్, మనోజ్ ఉన్నారు.




## వీరశైవ సమాజం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి14)ఃవికారాబాద్ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ఆవిష్కరించారు. ప్రతి ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలో జగజ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ ప్రాంగణంలో జరిగే రుద్ర పారాయణం, బసవారాధన కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వీరశైవ సభ్యులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో వీరశైవ సమాజం అధ్యక్షులు విజయ అప్ప , వీరేశం , బీచప్ప , విద్యాసాగర్ , భద్రప్ప , కే టీ సంగప్ప , వీరన్న , దయానంద్ స్వామి , సమాజ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 14)ఃకుల్కచర్ల మండలం పరిధిలోని హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లాల్ సింగ్ తండా, సోమ్లా నాయక్ తండా, కుసుమసముద్రం, చెరువు ముందలి తండా, గోరిగడ్డతండా, అంతారం చెరువు ముందలి తండా, టేకులతండా, ఎత్తుకల్వ తండాలకు అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఈనెల 22న ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి శ్రీరాముని యొక్క అక్షింతలు తలపై చల్లుకొని శ్రీరాముని యొక్క కృపకు పాత్రులు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగారి ఆంజనేయులు, గుండుమల్ల చందు, రాజేందర్ నాయక్, పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 14): ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఆదివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని బ్రహ్మణ్‌వీధిలో రెండవ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో హిందువాహిని సభ్యులు ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా అక్షింతలను తలపై చల్లుకొని ప్రతీ ఇంట్లో దీపాలు వెలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ రాధాక్రిష్ణ, రాకేశ్, కిట్టుస్వామి, జోషి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతలు దక్కడం అందుగుల గ్రామస్థుల అదృష్టం

- గ్రామ సర్పంచ్ జయలక్ష్మిరాజు, బిజెపి మండల కార్యదర్శి వెంకటేష్‌ప్రజాపతి





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జనవరి 14): 5శతాబ్ధాల చరిత్ర కలిగిన అయోధ్య రామమందిర నిర్మాణ పూజల అక్షింతలు దక్కడం తమ గ్రామస్థుల అధృష్టమని మాడ్గుల మండలం అందుగుల సర్పంచ్ జయలక్ష్మిరాజు, భారతీయ జనతాపార్టీ మండల కార్యదర్శి అందుగుల వెంకటేష్ ప్రజాపతిలు అన్నారు. పవిత్రమైన స్వామివారి అక్షింతలను తమ గ్రామస్థులకు అందించిన రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. రామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌చే అందిన అయోధ్య రామమందిర అక్షింతలకు ఆదివారం మారపాకుల రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ జయలక్ష్మిరాజు, బిజెపి మండల కార్యదర్శి అందుగుల వెంకటేష్ ప్రజాపతి, పాలకవర్గసభ్యులు, నాయకులు అందుగుల గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి స్వామివారి అక్షింతలను ప్రజలకు పంపిణీ గావించారు. ఈ సందర్భంగా జయలక్ష్మిరాజు, వెంకటేష్ ప్రజాపతిలు మాట్లాడుతూ అయోధ్య రామమందిర అక్షింతలతో అందుగుల గ్రామస్థులందరికి మేలు జరుగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, భక్తులు అందుగుల వెంకటయ్య ప్రజాపతి, ఎం.శివకుమార్, సంతోష్ కుమార్, హరికుమార్, మహేష్ గౌడ్, సిహెచ్.అనిల్‌, స్వామి, అప్పిరాజు, రాజగోపాల్, వెంకటయ్య, మారుపాకుల పెంటయ్య, జగదీశ్వరచారి, సిహెచ్ శ్రీనివాస్, శ్రీరాములు, అందుగుల శివ, శ్రీనివాస్, దామర్ల శ్రీశైలం, కొప్పుల యాదయ్య, సీత వెంకటయ్య, పెద్దయ్య యాదవ్, గ్రామపంచాయతి పాలకవర్గసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం శాయశక్తులా కృషి

- సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్(జనవరి 14): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు రూపొందించి అమలుచేస్తుందని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ అంబటి ప్రభాకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగ సందర్భంగా మండల ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాబోవు 5యేండ్ల కాలంలో కాంగ్రె ప్రభుత్వం అమలుచేసే పథకాలతో ప్రజలందరు ఆనందమయ జీవితాలను గడుపుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషిచేస్తారని, నియోజకవర్గంలో నియంత పాలకులకు ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పినట్లు , రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని అంబటి ధీఆశాభావం వ్యక్తం చేశారు.

## చలో హైద్రాబాద్ పోరు గర్జనను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 14): డప్పు, చెప్పు వృత్తిదారులు, పారిశుధ్యకార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 29 న చలో హైద్రాబాద్ పోరు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేడి మహేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాలమేరకు ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు కొమ్మగళ్ళ నర్సింహ, గడ్డం కృష్ణ, చిన్న జంగయ్య, ముచ్చర్ల నర్సింహ, యాదయ్య, నరేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్లలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీ

- గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం
- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎన్ ఆర్ కృష్ణ



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 14): మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అనంతరం సంఘం అధ్యక్షుడు కృాఎష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి ఉత్సవాలలో ఆడపడుచులకు ఎంతో ఇష్టంగా కళాత్మకంగా వేసే రంగవల్లు ను ముగ్గుల పోటీలో వారి కలను గుర్తించి బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి జోగు స్రవంతి 2016 రూ. రెండవ బహుమతి బండి దమయంతి 1016 రూ. మూడవ బహుమతి మస్కు కీర్తి 500 రూ. అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల చంద్రయ్య. అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి జోగుసత్యం. యువజన సంఘం గౌరవ అధక్షులు మెతుకుపల్లి రమేష్. ఎన్ ఎల్ కృాఎష్ణ. కందుకూరి శివ. మస్కు గణేష్. అరుణ్. కందుకూరి కుమార్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ న్యయ్ యాత్రకి మద్దతు

బిఎంసి నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 14); మణిపూర్ నుండి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రారంభించనున్న భారత జోడో న్యయ్ యాత్రకు తన సంఘీభావం ప్రకటిస్తున్నట్లు, మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి వాహనానికి రాహుల్ గాంధీ పోస్టర్ పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గజ్జల రామచందర్, బోయినపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ కొవ్వూరు రాకేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సామ బాస్కర్ రెడ్డి, దాసరి కిరణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రానగర్‌లో ముగ్గుల పోటీలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 14); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్లో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34 వ డివిజన్ చంద్రానగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ ఇ. శేఖర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ టి. జంగయ్య ల చేతుల మీదగా ప్రథమ బహుమతి పూజ కు , ద్వితీయ బహుమతి అనిత కు, తృతీయ బహుమతి మాధవి లకు ముగ్గుల పోటీలో వారికి బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కాలని ప్రెసిడెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా కాలనీవాసులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నేను అనే భావం కన్నా.. నలుగురిలో మనం అనే భావన అంతులేని ఆనందాలన్నిస్తుందని అన్నారు. సంక్రాంతి పరమార్థం కూడా అదేనన్నారు. మన దగ్గర ఉన్న దాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన పండుగ అని కొనియాడారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ రోజున పెద్దలకు తర్పణం విడవటం తరతరాలుగా ఆచారంగా వస్తుందన్నారు. ఈ ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కాలనీ జాయింట్ సెక్రెటరీ వెంకటేష్ సిద్దేశ్వర చారి, మధుకర్, భారత్, గోవర్ధన్, రవి, రంజిత్, కాలనీ మహిళలు సోనాలి, పార్వతి, లక్ష్మి, సుప్రియ, చిన్నారులు పాల్గొన్నారు.

# కందుకూరు మండల కేంద్రంలో భోగి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 14): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తొలిరోజు భోగి వేడుకులు కందుకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నవతరం యూత్ ఆధ్వర్యంలో తెల్లవారు జామున భోగి వేశారు. కార్యక్రమంలో తల్లోజు వినోద్ చారీ, సతీష్ కుమార్,ఎండి అజీజ్, ఎండి ముకీమ్, విఘ్నేష్, నిశాంత్, సత్తయ్య, అభి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ సత్తా చాటిన వికలాంగుడు 18 ఏళ్ల కుర్రాడు అజయ్

### మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న అజయ్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 14)ః బషీరాబాద్ పట్టణంలో బిఎంఆర్ – ఎంఎన్ఆర్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో 18 ఏళ్ల కుర్రాడు అజయ్ సత్తాచాటారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచి తమ జట్టుకు కష్ట సమయంలో వికెట్లు తీసి విజయతీరానికి తీసుకెళ్లాడు. అజయ్ ఆట తీరుని చూసి గ్రామస్తులు వీక్షకులు ఆచార్యపోయారు. అంగవైకల్యంతో వంటి చేత్తో తనకున్న క్రికెట్ క్రీడ పట్ల ఉన్న ఆసక్తి నైపుణ్యంతో తమ జట్టును విజయం సాధించే విధంగా కష్టపడ్డాడు. ఒక ఓవర్లో ఎలాంటి పరుగులు ఇవ్వకుండా రెండు వికెట్లు తీసుకోవడం అందరికీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇది ఆ మైదానంలో మొదటిసారిగా జరిగింది. అజయ్ వేసిన రెండో ఓవర్లో మూడు వికెట్లు తీసుకొని 8 పరుగులు సమర్పించుకున్నాడు. మైదానంలో ఉన్న క్రీడ అభిమానులకు మరింత ఉత్తేజాన్ని కలిగించి క్రికెట్ నైపుణ్యంతో కూడిన ఆట అని తాను ఋజువు చేశాడు.

## నేడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చైతన్య నగర్‌కు రాక



### బీజేపీ నేత రమేష్ కుమార్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 14)ః భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు కేంద్ర మంత్రి ఇన కిషన్ రెడ్డి నేడు తాండూరు సెగ్మెంట్ పెద్దేముల మండలం చైతన్య నగర్ గ్రామానికి రానున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ఆదివాసీ గిరిజన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పీఎం జన జాతీయ ఆదివాసీ న్యాయ అభియాన్ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం చేస్తుందని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ చెప్పారు. మంత్రి హైదరాబాద్ నుండి ఉదయం 8గంటలకు బయలు దేరి పదిన్నర గంటలకు అనంతగిరి కొండల్లోని అనంత పద్మనాభస్వామి వారిని దర్శించుకొని 11 గంటలకు చైతన్య నగర్ కు చేరుకుంటారని రమేష్ కుమార్ చెప్పారు.

## సంక్రాంతి పండగ బిన్నమైంది

### దోమ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14)ః సృష్టి మనుగడకు సూర్యడి పాత్ర సాటిలేనిది రంగు రంగుల పతంగులతో సూర్యుడికి కృతజ్ఞతలు తెలపడం ఆనవాయితని దోమ సర్పంచుల సంఘం అద్యక్షులు కె. రాజిరెడ్డి అన్నారు. భోగీ పండగ రోజు పిల్లలతో కలిసి పతంగుల ఎగిరేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. పండుగలన్నీ చంద్రుడి గమనం మీద అదారపడి జరిగితే సంక్రాంతి మాత్రం సూర్యుడి గమనం ఆధారంగా జరుగుతుంది అందుకే అన్నీ పండగలకంటే సంక్రాంతి పండగ బిన్నంగా ఉంటుందని సర్పంచ్ కె రాజిరెడ్డి తెలిపారు. రంగవల్లులు భోగీ మంటలు గొబ్బెమ్మలు చేయడం కష్ట జీవులు చేతివృత్తిదారులకు తిండి గింజలు దానం చేయడం సంక్రాంతి పండగ ప్రత్యేకతన్నారు.

## బొంపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

### గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేత

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14)ః దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఆదివారం నాడు బోయిని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ప్రథమ బహుమతి రూ. 5000, ద్వితీయ బహుమతి రూ. 3000 ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారుగుడిసె రాము, భాస్కర్, హైమాద్, బషీర్, కోళ్ల నర్సింలు, ఉదంరావు పల్లి యాదయ్య, సంద భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మెన్ సునితా సంపత్ అభిమానుల మధ్య భీమ్ శెట్టి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

### -మెగా రక్తదాన శిబిరం -జన్మదిన వేడుకలలో పాల్గొని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః మండల పరిధిలోని చేన్నారం గ్రామం దగ్గర గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్,తాండూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్ అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తాండూరు జిల్లా ఆసుపత్రి సిబ్బంది రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎంతో మంది యువకులు అభిమానులు ముందుకు వచ్చి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి ఎమ్మెల్యే అన్నారు. మీరు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని నిండు నూరేళ్లు మీరు ఆనంద ఆరోగ్యాలతో,కీర్తి సంపదలతో వర్ధిల్లాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అన్నారు. పలువురు కాంగ్రెస్ నేతలు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీరు ఉజ్వలమైన ప్రజాజీవితాన్నిసంపూర్ణ ఆయురారోగ్యాలను అందుకోవాలని మనసారా





కోరుకుంటున్నాను'ఈ కార్యక్రమంలో యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆర్బిఎల్ బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యగాళ్ళ భీమప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సిములు ,జుంటుపల్లి అశప్ప, అగ్గనూర్ సర్పంచ్ భీమప్ప బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప, హనుమంతు ముదిరాజ్, కుర్వ మైపాల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

### -రైస్ మిల్లర్ల అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసాని శ్రీధర్ రెడ్డి - క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టుల బహుకరణ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రైస్ మిల్లర్ల అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసాని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలలో పాల్గొని క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. క్రీడలతో శారీరక ధారుఢ్యం ఏర్పడుతుందని, స్నేహభావం అలవడుతుందని తెలిపారు. చిన్నతనం నుండే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, స్థానిక నాయకులు కడుమూరు రాంరెడ్డి, ఏదుల సంతోష్ గౌడ్, క్రీడాకారులు సేవకు సంతోష్, నర్సింలు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నరేష్ గౌడ్, బిమయ్య, లోద్ద నరసింహులు గౌడ్, కోట్ల సాయి కుమార్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14)ః దోమ మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ బల్ల వెంకట్ రాణి ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి రూ. 2011, ద్వితీయ బహుమతి రూ. 1011 బహుమతులు సర్పంచ్ బల్ల వెంకట్ రాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడిన ఆరుగురిపై కేసులు నమోదు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 14): కొడంగల్ మండలంలోని చిట్లపల్లి, ఉడిమేశ్వరం గ్రామాల శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు కొడంగల్ హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపారు. చిట్లపల్లిలో శనివారం సాయంత్రం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు సీఐ రాములు ఆదేశానుసారం పోలీసు సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు తెలిపారు. వారి దగ్గరి నుంచి రూ.2620 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకోగా. ఆదివారం ఉడిమేశ్వరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి దగ్గరి నుంచి రూ.7900 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదుతో దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు పంపిణీ



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14)ః దోమ మండలపరిధిలోని కొండాయపల్లి గ్రామంలో ఆదివారం నాడు ప్రతి ఇంటికి వెళ్లి శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య 500 సంవత్సరాల నాటి వివాదానికి పరిష్కారం లభించి జనవరి 22 న శ్రీరాముల వారి ప్రాణా ప్రతిష్ట జరుగుతున్నందున అక్షింతలు ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో ఆదివారం కొండాయపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళా సంఘం అధ్యక్షులు గ్రామస్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అందరికి అవగాహన అవసరం

## 103వ వారం జ్ఞానమాల్లో ముఖ్యఅతిథిగా తాళ్ల కిరణ్



కీసర,మేజర్ న్యూస్:భారత దేశంలోని ప్రతి పౌరుడు డా.బాబాసాహెబ్ అంబెద్కర్ అందించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తిమ్మాయిపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాళ్ల కిరణ్ పేర్కొన్నారు. కీసర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కాని కుమార్ ఆధ్వర్యంలో 103వ వారం జ్ఞానమాల కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం జరిగిన ఈ జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిమ్మాయిపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాళ్ల కిరణ్ విచ్చేసి జ్ఞానమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. జ్ఞానమాల కార్యక్రమం యువతకి ఆదర్శంగా ఉందని అన్ని కులాలను, మతాలను కలువుకొని ముందుకుపోతుండటం ఆదర్శనీయమని అన్నారు. మారుతున్న నేటి కాలంలో ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు యువత అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అనుభవాలను, జనవరి 14యొక్క ఆవశ్యకత, ప్రతిగ్రామంలో కమిటీలు ఏర్పాటు తదితర అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు. కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పారునంది వేణుగోపాల్, కోశాధికారి కాసుకుంట శ్యామ్ కుమార్, సంయుక్త, కార్యదర్శులు కట్ట శంకరయ్య, కంచేమిది సంతోష్, గంగి సుధాకర్, బత్తుల ఆంజనేయులు, మొరుగు నవీన్, బీఎస్పీ మేడ్చల్ కన్వీనర్ బోడ జంగయ్య, మండల మాజీ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్, జర్నలిస్ట్ గణేష్, శీలం మల్లేశ్, కీసర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, గంగి ఆంజనేయులు, రామారం రమేష్, నల్ల వెంకట్ రెడ్డి, రాజలింగం ముదిరాజ్, సుమన్ బన్నీ, గోధుమకుంట గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంచాల శ్రీకాంత్, శీలం భూపాల్, వూండ్రు నాగేష్, వూండ్రు పవన్ కు మార్, తిమ్మై పల్లి గ్రామ అంబేద్కర్ సంఘం కానుకుంట ప్రవీణ్ కుమార్ (కార్యదర్శి ), తాళ్ళ అరవింద్, తాళ్ళ రాజు (ఉపాధ్యక్షులు), తాళ్ళ ప్రశాంత్ (కోశా ధికారి), తాళ్ళ మల్లేష్ (9వ వార్డ్ నెంబర్), ఉత్తమ్, రాజు, మహేష్,తనీష్, నిఖిల్, కొండల్,చంటి, నవీన్, బబ్లు, బబ్బి, బన్నీ, రోహిత్, జశ్వంత్, వినయ్‌లు పాల్గొన్నారు.



# ఆనందమయ జీవనానికి ప్రతీక రంగవళ్ళులు

▶▶ ఆర్కపల్లిలో హిందుధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

▶▶ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ ఏర్పుల జంగయ్య

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 14): రంగు రంగులతో మిళితమైన రంగవళ్ళులు ఆనంద మయ జీవనానికి ప్రతీక అని మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య అన్నారు. పాడిపంటలు ఇండ్లచేరి అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నిండేవేళ వచ్చే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటుచేసిన హిందు ధర్మపరిరక్షణ సమితి నాయకులు అభినంధణీయులని ఆయన పేర్కొన్నారు. ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజ నేయస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం హిందు ధర్మపరిరక్షణ సమితి నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, జమ లాపురం రాంకిషన్‌ల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ముఖ్య అతిథిగా హాజరై ముగ్గుల పోటీల నిర్వాహకులు, కాశీవిశ్వేశ్వర వీరాంజనేయ ఆలయకమిటి సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిల్చిన పోలె జ్యోతికి ప్రథమ బహుమతి కింద 5వేల రూపాయల



నగదును, తోలు సంతోషకు ద్వితీయ బహుమతి కింద 3వేల రూపాయల నగదును, తృతీయ బహుమతి కింద యాచారపు శ్రీజకు 2వేల రూపాయల నగదును సర్పంచ్ ఏర్పుల జంగయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా సంక్రాంతిని పురస్కరించుకొని ఆర్కపల్లి గ్రామంలో యువతకు క్రీడాపోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ యేటా హిందు ధర్మపరిరక్షణ సమితిచే ముగ్గుల పోటీలు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ప్రజలంతా సంక్రాంతిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు, ముగ్గుల పోటీలు నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.



## మట్కా ఆడుతున్న ఇద్దరి అరెస్ట్,వారి నుంచి రూ.9960 నగదు స్వాదీనం - 2 ఫోన్లు,బైక్ సీజ్

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి14):

జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్పై ఎం.ప్రశాంత్ వర్ధన్ మరియు వారి యొక్క బృందం వికారాబాద్ పట్టణంలో నమ్మదగిన సమాచారం మేరకు తనీఖీలు చేయగా ఇద్దరు వ్యక్తులు మట్కా ఆడుతున్నారని వారిని తనిఖీలు చేయగా మొబైల్‌లో ఆన్‌లైన్ రూపంలో మట్కా ఆడుతున్నారని నిర్ధారించుకుని వారిని అరెస్ట్ చేశారు.మట్కా ఆడుతూ పట్టుబడ్డ వారు ధన్నారం గ్రామానికి చెందిన లాల్ మొహమ్మద్,శివారెడ్డి పేటకు చెందిన అబ్దుల్ జబ్బర్ అని పోలీసులు తెలిపారు.ఇద్దరి వద్ద నుండి రూ. 9,960 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేసి వికారాబాద్ పట్టణ పోలీస్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు



**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి14):జిల్లా ప్రజలకు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మకర సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంతమైన వాతవరణంలో జరుపుకోవాలని తెలిపారు.

## రాహుల్ గాంధీ భారత్ జోడో న్యయ్ యాత్ర విజయవంతం కావాలి

**బి ఎం సి మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 14); బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కాశీబుగ్గ దేవాలయంలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యయ్ యాత్ర విజయవంతం కావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా, కాశీ బుగ్గ దేవాలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి 1,116 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గజ్జల రామచందర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, కొవ్వూరు రాకేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సామ బాస్కర్ రెడ్డి, దాసరి కిరణ్ మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత - కేసు నమోదు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 13): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామం నుండి ఆదివారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిఎస్ 07యుకె 9065 నంబర్ గల ట్రాక్టర్‌ను పట్టివేసి కేసు నమోదుచేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. నల్లజెర్వు రహదారిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని, ఈ మేరకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ కట్ట జంగయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## గోధుమకుంట అంబెడ్కర్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడుగా మంచాల శ్రీకాంత్ నియామకం



కీసర,మేజర్ న్యూస్:గోధుమకుంట గ్రామశాఖ అంబెద్కర్ సంఘం అధ్యక్షుడుగా మంచాల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారంకీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ఉపాధ్యక్షులు బక్కని కుమార్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో గోధుమకుంట గ్రామ నూతన అంబెద్కర్ సంఘం కమిటీ నియామకం జరిగింది. ఈ మేరకు మండల నాయకులు అంబేద్కర్ సంఘం బలోపేతం కోసం పలు సూచనలు చేశారు. మండలంలోని ప్రతిగ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంను ఏర్పాటు దళిత కాలనీలో గ్రంధాలయాలను ఏర్పాటుకు సమిష్టిగా ఏర్పాటు చేసుకుందామని తీర్మానం చేసుకున్నారు. ★నూతన కమిటీ ఏర్పాటు గోధుమకుంట గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా మంచాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బంటు అరవింద్ ఉపాధ్యక్షులు మంచాల బాలయ్య, మేకల మహేష్, కోశాధికారి మంచాల అఖిల్ సంయుక్త కార్యదర్శులుగా బంటు సందీప్, మంచాల భారత్, ప్రవీణ్ కుమార్, మంచాల రాఘవేందర్ లను గ్రామ పెద్దలు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బంటు శ్రీనివాస్, మంచాల వెంకటేష్, బంటు నర్సింగరావు, కట్ట నర్సింగరావు మండల సంయుక్త కార్యదర్శి మెరుగు నవీన్, కట్ట శంకరయ్య, గంగి సుధాకర్, బత్తుల ఆంజనేయులు, కోశాధికారి శ్యామ్ కుమార్ మరియు మాజీ ఉపాధ్యక్షుడు గంగి ఆంజనేయులు, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, తిమ్మాయిపల్లి గ్రామ అధ్యక్షుడు తాళ్ళ కిరణ్, అంబేద్కర్ అభిమానులు యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## భైంసా ఎంపిపిగా ఎన్నికైన అబ్దుల్ రజాక్ ను సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 14): బిజెపి తరపున భైంసా ఎంపీపీ గా ఎన్నికైన అబ్దుల్ రజాక్ ను ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సన్మానించి, అభినందించారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది నినాదం కాదు మా పార్టీ విధానం అని బిజెపి పార్టీపై ఉన్నటువంటి ప్రత్యర్థి పార్టీల విమర్శలు అపోహలు మాత్రమే అని నిరూపిస్తూ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తరువాత స్థానిక సంస్థల్లో మొట్టమొదటి మండల పరిషత్ అధ్యక్షులుగా ఒక ముస్లిం వర్గాలకు అవకాశం కల్పిస్తూ నిర్మల్ జిల్లా భైంసా మండల ఎంపిపిగా అబ్దుల్ రజాక్ ను ఎన్నికవ్వడంలో కీలక పాత్ర పోషించిన ముదోల్ ఎమ్మెల్యే రామా రావు పాటిల్ కి అభినందనలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షుడు మరియు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఆదివారం భైంసా మండల కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో రామా రావు పాటిల్ గారిని మరియు నూతన భైంసా మండల ఎంపిపి అబ్దుల్ రజాక్ గారిని కలిసి సన్మానించడం జరిగింది,అదే విధంగా అధికార వికేంద్రీకరణ ద్వారా అట్టడుగు స్థాయిలో అభివృఎద్ధికి కారణం అయిన స్థానిక సంస్థలను గత భారాస ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ,కాంగ్రెస్ నేతృఎత్వంలోని ప్రభుత్వం అయినా రాజ్యాంగ బద్దంగా స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను విడుదల చేసి బలమైన స్థానిక ప్రభుత్వాల ద్వారా ప్రజలకు అభివృఎద్ధి సంక్షేమ పలాలు అందేలా పనిచేయాలి అని పిలువునిచ్చారు..ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి తో పాటు బిజెపి నాయకులు సత్యనారాయణ రెడ్డి,నరేష్,అశోక్,వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ వెస్ట్ గాంధీ నగర్ లో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన చైర్మన్ చంద్రారెడ్డి



కీసర,మేజర్ న్యూస్(జనవరి,14): సంకాంత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం నాగారం వెస్ట్ గాంధీ నగర్ 14 వార్డ్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని విభిన్న రూపాల్లో ముగ్గుల ను ఆవిష్కరించి ఆకట్టుకున్నారు. నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ మాదిరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి లు ముఖ్య అతిధులుగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో కాలనీ అసోసి యేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కీసరలో ముగ్గుల పోటీలు

### బహుమతులు అందజేసిన బీజేవైఎం ఉపాధ్యక్షుడు నల్ల వెంకట్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(జనవరి,14):సంక్రాంతి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బీజేపీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల వెంకట్ రెడ్డి బహుమతులను అందజేశారు.కీసర మండల కేంద్రం లోనిశివాజీ నగర్, నందిని నగర్, యాదవ బస్తి ,ముదిరాజ్ బస్తి, చాకలి బస్తి, గ్రామపంచాయతీ పరిసరాల ప్రాంతం, రామలింగేశ్వర కాలనీ, సిద్ధార్థ పాఠశాల పరిసరాల ప్రాంతం, అరుంధతి పాఠశాల పరిసర ప్రాంతం, పుడమి పాఠశాల పరిసర ప్రాంతం, కుమ్మరి వాడ, కామునికాంత ప్రాంతం, ఇంటి వాకిట్లో ముగ్గులు వేసిన మహిళలకు 105 ప్రోత్సాహకబహుమతులను అందజేశారు.

## సీతారామస్వామి దేవాలయంలో...ఘనంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం



శామీర్పేట, మేజర్ న్యూస్ (జనవరి 14) : భోగి పండుగ సందర్భంగా సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారంతూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం మధుసూదన్ దంపతులు చేత ఘనంగా నిర్వహించారు. పూజారి సీతారామచార్యులు, రామాలయం ధర్మకర్త బక్కోల రాణి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ చైర్మన్ పెండం లక్ష్మినారాయణ, మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహ్మారెడ్డి, ఏల్లెంకి భారతమ్మ, స్థానికులు పట్నం యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 14):క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని బద్దం నరసింహారెడ్డి, కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అంకుషాపూర్ కె.ఆర్ క్రికెట్ మైదానంలో ఏసిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం బద్దం నరసింహారెడ్డి కార్తీక్ రెడ్డిలు క్రీడాకారులకు దుస్తుల పంపిణీ చేశారు. ఆదివారం ఆడిన మ్యాచ్లో ఆల్ ఫ్రెండ్స్ టీం పై టైటాన్ టీం ఘన విజయం సాధించడంతో క్రీడాకారులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, అందుకు మా వంతు సహాయం ఎల్లప్పుడూ అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆట్ల లక్ష్మీనరసింహారెడ్డి, క్రీడాకారులు కెప్టెన్ మోర మల్లారెడ్డి, వైస్ కెప్టెన్ హరిత లింగారెడ్డి సభ్యులు గోరుకంటి నరేష్, నాని, కిరణ్, నాగరాజు, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



దోమ మండలపరిధిలో ని దోర్నాల్ పల్లి గ్రామంలో మైసమ్మ దేవత పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దోమ మండల పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,గ్రంధాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, దొంగ ఎన్కేపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, దోర్నాల్ పల్లి ఉపసర్పంచ్ అనిల్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల పై కొరడా విధించిన పోలీసులు

### రూ. 6500 నగదు పట్టివేత



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 14): మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామ శివారులో పేకాట రాయుళ్ల పై పోలీసులు, టాస్ఫోర్స్ పోలీసులు,దాడులు నిర్వహించారు. వివరాల లోకి వెళ్తే ధారూర్ గ్రామానికి చెందిన షేక్ జాంగిర్ ఎండి.జాకిర్, మందపాటి కన్నయ్య, ఓగులాపురం రవి, బుజ్జయ్యోల్ల సంగమేష్, వీరందరూ కలిసి పేకాట ఆడుతుండగా పోలీసులు, టాస్పోర్ట్ పోలీసులు దాడులు నిర్వహించి వారిని పట్టుకున్నారు. వీరి నుండి 6500 నగదు ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.